VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 07 ఆగష్టు 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 11



2లో

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అమెరికాలో బిజీ బిజీగా సిఎం రేవంత్



### పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు

### తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు

### ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

**హైదరాబాద్:** టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్గ ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు

ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

## స్కూలు బస్సు బోల్తా విద్యార్థులకు తప్పిన ముప్ప



**హైదరాబాద్:** కాటేదాన్ టీఎన్జీవో స్ కాలనీ మణికంఠ హిల్స్ లో ఉన్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ నిలిపి ఉంచాడు. స్కూల్ అయిపోగానే రోజూలానే చిన్నారులు బస్సు ఎక్కారు. బస్సు వంపులోకి మెల్లిగా కదిలి ముందు నిలిపిన కారును, విద్యుత్ స్థంభాలను ఢీ కొని పక్కకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదమే తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులకు ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి వంపుగా ఉన్న ప్రాంతంలో బస్సును నిలిపి ఉంచినందుకు డ్రైవర్?పై స్కూల్ యాజమాన్యం మండిపడింది. డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## బంగ్లాదేశ్ పరస్థతులపై కన్నేసి ఉంచాం

ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం

మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం

అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి



2లో

## రుణమాఫీ అమలులో తకరారు

### వేలాదిగా రైతుల ఫోన్లు: కిషన్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పిచారు. తెలంగాణ ఏర్పాటులో ఆమె కీలక భూమిక పోషించారని అన్నారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయ నున్నారు.

## సాగర్‌కు కొనసాగుతున్న కృష్ణమ్మ వరద

### 22 గేట్లు ఎత్తి నీటి విడుదల చేసిన అధికారులు

నల్లగొండ,: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధికారులు 22 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌కు 3,00,995 క్యూసెక్కుల వరద వస్తున్నది. అతే మొత్తం కిందికి వెళ్తున్నది. క్రస్ట్ గేట్ల ద్వారా 2,55,296 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7601 క్యూసెక్కులు, కుడి కాలువకు 7878, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,420 క్యూసెక్కులు, ఏఎమ్మార్ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఇక ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుకాగా, ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగుల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్ట నీటినిల్వ 312.50 టీఎంసీలు. ఇప్పుడు 298.30 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. సాగర్ నుంచి భారీగా వరద దిగువకు వెళ్తుండటంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు క్రమంగా నిండుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175



అడుగులు కాగా, ఇప్పుడు 142.71 అడుగులుగా ఉన్నది. 45.77 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికిగాను 10.65 టీఎంసీలు ఉన్నాయి. ప్రాజెక్టుకు 74,443 క్యూసెక్కుల వరద వస్తుండగా, 25,676 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

### ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్

**హైదరాబాద్:** తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు.

ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంఎ÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు.

హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు. ఐటీ పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉండే విధానాలను కొనసాగించాలని కేటీఆర్ తన ట్వీట్‌లో కోరారు. ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్లకు మద్దతు ఇవ్వాలని, కొత్త రకమైన పెట్టుబడులను ఆకర్షించాలని తెలిపారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్ట్ అప్‌లకు అన్ని



రకాలుగా సపోర్ట్ ఇవ్వాలని కేటీఆర్ చెప్పారు. మౌలిక సదుపాయాలను నిరంతరాయంగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉండాలని,

శాంతి భద్రతలను కఠినంగా అమలు చేస్తే.. రాష్ట్రంలో ఐటీ రంగం సమగ్రమైన వృద్ధి సాధిస్తుందని కేటీఆర్ తెలిపారు.

## రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు


ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ

బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



2లో



## ఎమ్మెల్యే ఫిరాయంపులపై విచారణ

ఆదేశాలిచ్చేదాకా చర్య తీసుకోరా

పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ప్రశ్న

2లో

వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ
2
బుధవారం 07 ఆగస్టు 2024

# తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

హైదరాబాద్:తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## బంగ్లాదేశ్ పరస్థితులపై కన్నేసి ఉంచాం

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్(÷ూ ఏజీతిబరజీనీజీస)..పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడించారు. 'భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

**హైదరాబాద్:**గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల



వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్న అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు.కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించు కోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాఫీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల.

రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

## జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ నివాళి



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపోలేనిదని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. పుట్టుక మీది.. చావు మీది.. బతుకంతా తెలంగాణది అని కీర్తించారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగిందని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం కొనసాగుతున్నదని చెప్పారు. పుట్టుక మీది.. చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానమని వెల్లడించారు. జయహో జయశంకర్ సర్.. పిడికిలెత్తి పలుకుతోంది తెలంగాణ జోహార్ అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక జయశంకర్ సార్ జయంతిని హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలు దేవీ ప్రసాద్, వాసుదేవ రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే ఫిరాయింపులపై విచారణ

హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా.. అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించక పోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టును ఆశ్రయించారన్నారు. వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సమీక్షించవచ్చన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ట్రైబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందన్నారు.



## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

### డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరుకాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయిదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జూలై- 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు-05) వాయిదా వేశారు. నిన్న విచారణకు కవిత తరుఫు న్యాయవాదులు హాజరు కాలేదు. ఇవాళ డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత ఉపసంహరించుకున్నారు.

# మెడిసిన్ సీట్ల విషయంలో లోకల్ సమస్య

### తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా

### ఎక్స్ వేదికగా ప్రభుత్వానికి కెటిఆర్ ప్రశ్న

హైదరాబాద్: మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని విమర్శించారు. జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నుంచి 12 తరగతి వరకు రాష్ట్రంలో చదివిన విద్యార్థులే స్థానికులు అవుతారని ప్రభుత్వం చెబుతున్నదని, దీని ప్రకారం చాలా మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులే తెలంగాణలో లోకల్ అవుతారని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాల కు చెందిన



విద్యార్థుల చాలా మంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారని వెల్లడించారు. కొత్త నిబంధనల ప్రకారం వారంతా తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో చదివే మన విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. 2023-24 విద్యాసంవత్సరం వరకు 6 నుంచి 12 తరగతి వరకు నాలుగేండ్లు గరిష్టంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా గుర్తించాం. దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్‌గానే పరిగణించబడే వారు.

తాజాగా ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాది మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారు. దీంతో మన విద్యార్థులు మెడిసిన్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా.. గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని డిమాండ్ చేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

**సూర్యాపేట:** మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదేనని అన్నారు. రైతురుణమాఫీ ఓ పెద్ద నిర్ణయమని అన్నారు. గతంలో బిఆర్ఎస్ దీనిని అమలు చేయలేక చతికిల పడిందన్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. హుజూర్ నగర్ లో 2వేల 160 డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అన్న మంత్రి .... నియోజకర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఐటీఐ కాలేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన తరువాత ఆయన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి.. షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. హుజూర్ నగర్ లో 100 పడకల ఆస్పత్రి



నిర్మాణం పరిశీలనలో ఉందని తెలిపారు. 2009లో ఆయన గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసి 2 వేల 160 ఇళ్ల నిర్మాణ పనులను 70 శాతం పూర్తి చేశామన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ మిగిలిన వర్క్ పూర్తి చేస్తామని చెప్పి పేదలను అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్? ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత రూ. 75 కోట్ల రూపాయిలతో హౌసింగ్? కాలనీ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. 2025 జనవరి నాటిని ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఇస్తామన్నారు.

# తాగునీటి ట్యాంకులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నల్లగొండ: అమృత్ పథకంలో భాగంగా చండూర్ లో 5 లక్షల లీటర్ల క్యాపాసిటి కలిగిన రెండు త్రాగునీటి ట్యాంక్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.... 2018లో కాంగ్రెస్ అధికారంలో లేకపోవడం వలన చండూరు అభివృద్ధి ఆగిపోయిందన్నారు. గతంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో చండూరులో ప్రతి గల్లి తిరిగిన వ్యక్తి సాదక బాధలు తెలుసుకున్నాన్నారు. చండూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం ...పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నభోజనం పథకం ఏర్పాట్లను పరిశీలించారు. ఇంకా మున్సిపాల్టీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇంకా ఈ ప్రాంతంలోని చేనేత కార్మికులు చాలా రకాల సమస్యల్లో కష్టాల్లో ఉన్నారని... వారు నమ్ముకున్న వృత్తి వాళ్లకు కడుపునిండా అన్నం పెట్టలేని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి చండూర్ ను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి అన్నారు.

వర్షాకాలం లో రోడ్ల పై మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఆదేశించారు. చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో మురుగు కాలువల మరమ్మత్తులను పూర్తిచేయాలని అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ లకు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని... కొన్ని పనులు మధ్యలోనే ఆపేశారని అలాంటి పనులకు వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి అన్నారు.

# "కల్లు డిపో" పై చర్యలు తీసుకోవాలి.

## గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఈ. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.

## ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు పిర్యాదు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 6**



నిభందనలు పాటించకుండా అక్రమాలకు పాల్పపడుతున్న మూడవ కల్లు డిపో పై చర్యలు తీసుకోవాలని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఈ. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, భవాని గీత పారిశ్రామిక సహకార సంఘము లి -3 లో సహకార సంఘాల బైలా నిబంధనలకు విరుద్ధం గా అన్యాయంగా అక్రమంగా స్థానికులు కానివారిని సభ్యులుగా పెట్టారని అన్నారు. ఇదివరకే వారి గ్రామ సంఘములో సభ్యులైన వారికి, టాపింగ్ టెస్టులో పాల్గొనని వారికి, కల్లు గీతరాని స్వంత బందువులకు, దుబాయ్ లో ఉన్నవారికి, ఉద్యోగమూ చేసుకునే వారికి సభ్యత్వము ఇవ్వడము జరిగిందన్నారు. వీరి సభ్యత్వాన్ని రద్దుపరిచి స్థానికంగా నివాసము ఉంటున్న నిజమయిన కార్మికులకు గుర్తించి వారికి ఈ సంఘము లో సభ్యత్వము కల్పించాలని డిమాండ్ చేశారు.సంవత్సరాల తరబడి పోరాడి సాధించుకున్న నిజామాబాద్ టీసీఎస్ -3, కల్లుడిపోలో అర్హులైన గీత కార్మికులకు అవకాశం కల్పించకుండా అధికారులు అసలు చెట్టు ఎక్కరాని వారిని, గీత వృత్తి తెలియని వారిని విదేశాల్లో ఉన్న వారిని బైలాను ఉల్లంఘించి ఒకే కుటంబం వారికి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, గీత వృత్తి వచ్చిన వారిని స్థానికంగా స్థిరనివాసం ఉన్న వారికి సొసైటీలో అవకాశం కల్పిస్తూ అక్రమంగా చొరబడిన గ్రామాల్లో టిఎఫి లైసెన్స్ దారులను వివిధ జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ సభ్యులుగా కొనసాగుతున్న వారిని తొలగించాలని అన్నారు.

**స్వామిగౌడ్, వారి కుటుంబ సభ్యులు గీతకార్మికులు కాదు.**

సీరియల్ నంబర్ 01 నుండి 15 వరకు సెపూర్ స్వామిగౌడ్ రక్త సంబంధీకులు ఉన్నారని, వీరు గీతకార్మికులు కారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సంఘ బైలా సెక్షన్ 6(2) (బి) లోని వివరణ ప్రకారము సంఘ రిజిస్ట్రేషన్ సమయములో వేరు వేరు కుటుంబాలకు చెందినవారై ఉండాలి, కానీ నిబంధనలకు విరుద్ధం గా వీరికి సంఘ సభ్యత్వము ఇవ్వడము జరిగిందన్నారు. సీరియల్ నంబర్ 16 నుండి 27 వరకు శ్రీ సెపూర్ స్వామిగౌడ్ దగ్గరి బంధువులు అందులో స్వామిగౌడ్ స్వంత వూరు వారు 8 మంది ఉన్నారని, వీరు ఆ ఊరి గీత పారిశ్రామిక సహకార సంఘములో సభ్యులుగా కూడ ఉన్నారని పేర్కొన్నారు. మిగతా వారు వేరే వేరే ఊరు వాల్లు వీరిని టాపింగ్ టెస్ట్ సమయములో అడ్రస్లు మార్చి కార్మికులుగా చేర్పించారని, ఇప్పటికి వారి స్వంత ఊరిలోనే నివాసము ఉంటున్నారని వివరించారు. సంఘం బైలా సెక్షన్ 19(1) లోని వివరణ ప్రకారము సంఘ స్థానికులై ఉండాలన్నారు.సీరియల్ నంబర్ 28,29,30, టాపింగ్ టెస్ట్ సమయములో వీరికి బదులు వేరే వారు పాల్గొనడం జరిగిందని, బైలా నిబంధనలకు ఇదివిరుద్ధము అని అన్నారు. అడ్మిషన్ నంబర్ 5 మరియు 39 వీరు సంఘము రిజిస్ట్రేషన్ సమయములో దుబాయిలో ఉన్నారని అన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులకు తాత్కాలికంగా ఆధార్ కార్డులో అడ్రస్ మార్చి సభ్యత్వము ఇచ్చిరని అన్నారు. తేదీ 23-11-2020 రోజున డిసిఓ సమక్షంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో స్థానికంగా నివాసం ఉంటున్న, నిజమైన గీత కార్మికులను ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించి, కొత్త సభ్యులుగా తీసుకోవాలని తీర్మానం చేశారని గుర్తు చేశారు. దానిని ఇప్పటి వరకూ అమలు చేయడం లేదనిఅన్నారు. అందువల్ల వెంటనే నూతనంగా గీత కార్మికులను తీసుకునే విధంగా ఆదేశించాలని అన్నారు. భవాని గీత పారిశ్రామిక సహకార సంఘము లి. నిజామాబాదు - 3 సభ్యులందరికీ ఎక్సైజ్ శాఖ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వలని, అక్రమాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.



# రూ. 43 కోట్లతో ఆర్మూర్‌లో తాగునీటి విస్తరణ పనులు

## ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి వెల్లడి.

## కలెక్టర్ తో కలిసి పంప్ హౌస్, వాటర్ ట్యాంకుల పరిశీలన.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఆగస్టు 06**

మున్సిపల్ పట్టణం పరిధిలో తాగునీటి విస్తరణ పనుల కోసం రూ.43 కోట్ల నిధులను వెచ్చించనున్నామని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యేలు మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించి తాగునీటి సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. సిద్ధులగుట్టపై గల పంప్ హౌస్, హౌసింగ్ బోర్డు కాలనీ, ధోబీఘాట్ వాటర్ ట్యాంకులు, బాల్కొండ గుట్టపై గల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి వనరులను పెంపొందించేందుకై అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆర్మూర్ మున్సిపాలిటీకి రూ. 43 కోట్ల నిధులను మంజూరు చేశాయని తెలిపారు. ఈ నిధులతో అవసరమైన చోట కొత్త ట్యాంకుల నిర్మాణాలు, పైప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే రానున్న మరో ఇరవై ఏళ్ల వరకు ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు తాగు నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ట్యాంకుల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించిన ప్రతిపాదిత స్థలాలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ సందర్శించిన సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి చేయబడిన రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలెవరూ తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా పనులను పక్కాగా జరిపించాలని హితవు పలికారు. ప్రజోపయోగ పనులలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంచర్ లు ఏర్పాటు చేస్తున్న వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. వీరివెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య, డీసీసీబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# జయశంకర్ ఆశయాలతో ముందుకు సాగుదాం.

## - జయంతి వేడుకలో ఎమ్మెల్యేలు, కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 06 :**





తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కంటేశ్వర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. అనేక వనరులు ఉన్నప్పటికీ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఆశించిన రీతిలో అభివృద్ధి సాధించకపోవడానికి గల కారణాలను, తెలంగాణాకు జరిగిన అన్యాయాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించడంలో జయశంకర్ కృతకృత్యులయ్యారని అన్నారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయం అయిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, అంతకు ముందే ప్రొఫెసర్ జయశంకర్ స్వర్గస్థులు కావడం ఎంతో బాధ కలిగించిందన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తూ అహరహం శ్రమించారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శం కావాలి

## - టీయు సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి.

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, ఆగస్టు 6:**




తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం అందరికీ ఆదర్శం కావాలని, రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులు అధ్యయనం చేయాలని టియు సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి అన్నారు. మంగళవారం ప్రో.జయశంకర్ జయంతి సందర్భంగా టియు సౌత్ క్యాంపస్ లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డా.రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నత వ్యక్తి ప్రో.జయశంకర్ అని అన్నారు. తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సిద్ధాంతమే ప్రాతిపదికగా పోరాటం జరిగిందని అన్నారు. నీళ్ళు, నిధులు నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన వ్యక్తి ప్రో.జయశంకర్ అని, అందుకే ఆయన జీవితాన్ని, ఉద్యమాన్ని విద్యార్థులు అధ్యయనం చెయ్యాలని పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన పుస్తకాలను లైబ్రరీ లో పెట్టించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డా. ఎస్.నారాయణ అధ్యక్షత వహించగా అధ్యాపకులు డా .లలిత, హాస్టల్ వార్డెన్ లు డా. యాలద్రీ, డా.సునీత, ఏపిఆర్ఓ డా.సరిత పిట్ల, అధ్యాపకులు డా.రమాదేవి, డా.నర్సయ్య, డా.ఇంద్రకరణ్, డా. శ్రీకాంత్, డా.కనకయ్య, డా.శ్రీనివాస్, డా.రమేష్, డా.వెంకట్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్, గద్దర్ ఆశయాల సాధనకు పోరాడాలి.

## - "సత్యశోధక్" ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఆగస్టు 6:**



తెలంగాణ రాష్ట్రమే ఊపిరిగా, స్వరాష్ట్ర సాధనే జీవిత ధ్యేయంగా ఉద్యమించిన మహనీయులు, తెలంగాణ రాష్ట్ర తొలి, మలి దశ ఉద్యమ, సాంస్కృతిక రథ సారదులు, యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పర్చిన స్ఫూర్తిదాతల ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజా గాయకుడు, యుద్దనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) ప్రథమ వర్ధంతిని మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. మొదటగా జయశంకర్, గద్దర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఎదగడం, విద్యార్థి దశలో సామాన్య కార్యకర్తగా కొనసాగిన వ్యక్తి తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమానికి దిక్సూచిగా మారడం అసాధారణమని, నిరాడంబరత నిబద్ధత ఆత్మవిశ్వాసం స్నేహశీలత విశ్వసనీయత ఆచరణశీలత అన్నిటిని మించి నిలువెత్తు మానవత్వం మూర్తీభవించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. విద్యార్థిదశ నుండి జీవిత చివరి అంకం వరకు ఉద్యమాలతోనే గడిపిన గద్దర్, నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి, ప్రజాఉద్యమాల్లో గోసి గొంగడి వేసుకొని సేలల్లో, సెలకల్లో బానిస బతుకులను స్ఫూర్తిగా తీసుకొని పోరాట పాటలను రాస్తూ, అనేక ప్రజా ఉద్యమాల్లో ముఖ్యంగా గ్రామాల్లో కష్టజీవులకు అండగా నిలిస్తూ ఐదు దశాబ్దాల తరబడి పేదల కోసం పోరాడరని అన్నారు. ప్రజలను చైతన్యం చేస్తూ నూతన సమాజం కోసం తన ఆటా పాటను తూటాల్లా పేల్చి రాజ్యాన్ని వణికించిన యోధుడు గద్దరన్న అని కొనియాడారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు, యువత ఉన్నత విలువలు మానవీయ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చిరస్మరణీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్.

## - జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 6:**

చిరస్మరణీయులు ప్రొఫెసర్జయశంకర్ సార్ అని, స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని కృషి చేశాడని జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ అన్నారు. మంగళవారం జిజిహెచ్ లో తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డాక్టర్ ప్రతిమారాజ్, ఆసుపత్రి సిబ్బంది పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ, తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన మహానుభావుడు, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తొలుతడుగులేసి, తన జీవిత చరమాంకము వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచిన ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. ఆయన చేసిన కృషికి నేడు మనం స్వేచ్ఛ వాయులు పీలుస్తున్నామని, తెలంగాణ యావత్తు ఎల్లప్పుడూ ఆ మహానుభావుని స్మరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. వి వి రావు, వైద్య విభాగాధిపతులు డా. బాలరాజ్, డా. కమ్రన్, పద్మ, ఆఫీసు సూపరింటెండెంట్ సాయిలు , నర్సింగ్ గ్రేడ్ I చంద్రకళ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి




**సిద్ధిపేట:**ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి మంత్రి పొన్నంప్రభాకర్. సూచించారు. ప్రజలు కూడా భూముల రోణలో భగస్వాములు కావాలన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు ఉండాలని..తర్వాత అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కొత్త చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాజకీయ లకు అతీతంగా ప్రజాపాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు. స్వచ్ఛదనం పచ్చదనం నిత్య జీవితంలో బాగం కావాలని సూచించారు పొన్నం. నిరంతరం పర్యావరణ పరిరక్షణపై అందరు భాగస్వామ్యం కావాలని చెప్పారు. అందరు మొక్కలు నాటాలి,దానిని కాపాడాలని చెప్పారు. హుస్నాబాద్ కొత్త చెరువు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్లకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

వేగుచుక్క
బుధవారం 07 ఆగస్టు 2024





# ఎన్టీఆర్..ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమల్లె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ప్రశాంత్ నీల్ సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడని తెలిసిందే. ప్రస్తుతానికి ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2పై ఫోకస్ పెట్టాడని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్ షెడ్యూల్ పై స్పష్టత రానుందని తెలుస్తోంది.




# జాన్వీని సరిగ్గా వాడుకున్న దేవర!




పాన్ ఇండియా ట్రెండ్ మొదలైన తర్వాత అనేక మంది బాలీవుడ్ యాక్టర్స్ టాలీవుడ్ లో అడుగు పెట్టారు. అలానే టాలీవుడ్ డైరెక్టర్స్ బీటౌన్ కి వెళ్లి హిందీ స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. మన ఫిలిం మేకర్స్ అక్కడి స్టార్స్ ను విభిన్నమైన పాత్రల్లో సరికొత్తగా చూపిస్తున్నారు. వారిలోని మరో కోణాన్ని ఆవిష్కరించడంలో సక్సెస్ అవుతున్నారు. తమ స్టార్స్ ని సరిగ్గా ఎలా ఉపయోగించుకోవాలో బాలీవుడ్ దర్శకులకు చూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా కొరటాల శివ సైతం జాన్వీ కపూర్ ను అద్భుతంగా ప్రెజెంట్ చేసినట్లు తెలుస్తోంది.'దేవర' సినిమాతో దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ కు జోడీగా నటిస్తోంది. ఆమె తంగం అనే పల్లెటూరి యువతి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ లో ఆకట్టుకోగా.. లేటెస్టుగా వచ్చిన 'చుట్టమల్లే' పాటతో అందరినీ మెస్మరైజ్ చేసింది. స్క్రీన్ మీద అమ్మడు ఎంతో అందంగా కనిపించడమే కాదు, రొమాంటిక్ సాంగ్ లో తారక్ తో కలిసి అద్భుతమైన కెమిస్ట్రీని పంచుకుంది. పాటకు తగ్గట్టుగా సింపుల్ స్టెప్పులతో అలరించింది. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా జాన్వీనే కనిపిస్తోంది. ఇప్పటి వరకూ ఏ హిందీ సినిమాతోనూ రాని అటెన్షన్ ఈ ఒక్క సాంగ్ తో వచ్చింది.జాన్వీ కపూర్ సినీ ఇండస్ట్రీకి వచ్చి ఆరేళ్లు దాటిపోయింది. 2018 సంవత్సరంలో 'ధడక్' అనే సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ.. అర డజనుకు పైగా హిందీ చిత్రాల్లో నటించింది. వాటిలో కొన్ని బాక్సాఫీస్ వద్ద బాగానే పెర్ఫార్మ్ చేసాయి కానీ, సరైన కమర్షియల్ సక్సెస్ మాత్రం దక్కలేదు. ఏవీ కూడా జాన్వీ కెరీర్ ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లడానికి ఉపయోగపడలేదు. రీసెంట్ గా వచ్చిన 'ఉలాజ్' మూవీ కూడా డిజాస్టర్ దిశగా పయనిస్తోంది.నిజాయతీగా మాట్లాడుకుంటే నటన పరంగా జాన్వీ కపూర్ తన తల్లి మాదిరిగా అద్భుతమైన నటి కాదు. కానీ అతిలోక సుందరి అందాన్ని పుణికిపుచ్చుకుంది. గ్లామర్ తో పాటుగా మంచి డ్యాన్సింగ్ స్కిల్స్ కలిగి ఉంది. కాబట్టి దర్శకులు ఆమె టాలెంట్ ను ఇతర మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు.
ఆమె అందచందాలను ఇంకా అందంగా తెర మీద ఆవిష్కరించవచ్చు. కానీ బాలీవుడ్ ఫిలిం మేకర్స్ ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. ఇప్పుడు కొరటాల శివ 'దేవర' సినిమాతో మొట్టమొదటిసారిగా జాన్వీని గ్లామర్ క్వీన్ గా, హాట్ బ్యూటీగా చూపించి సినీ అభిమానులను ఆకట్టుకున్నారు.


---




# బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు







స్టార్ హీరో బాలకృష్ణకు ఉన్న ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఆయన సినిమాల గురించి ఏ అప్‌డేట్స్ వచ్చినా అవి క్షణాల్లో వైరల్‌గా మారతాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆయన సినిమాలకు సంబంధించిన కొన్ని వార్తలు తెగ షేర్ అవుతున్నాయి. బాలకృష్ణ -బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా (ఎన్‌బికె109) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇందులో బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు తెలుస్తోంది. ఊర్వశీ రౌతేలా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కీలకపాత్రల్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే బాలయ్య సరసన ప్రగ్యాలను తెరపై రెండోసారి చూడొచ్చని అభిమానులు అనుకుంటున్నారు. ఇందులో బాబీదేవోల్ విలన్‌గా కనిపించ నున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్.
ఈ ఏడాది సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న చిత్రాల్లో ఫహద్ ఫాజిల్ నటించిన 'ఆవేశం' ఒకటి. జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంది. కేవలం రూ.30 కోట్లతో నిర్మించిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ ప్రపంచవ్యాప్తంగా రూ.150కోట్లు వసూలుచేసింది. ఇప్పుడీ చిత్రాన్ని బాలకృష్ణ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా హక్కులను కూడా టాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది.




# పవన్‌కల్యాణ్, రవితేజతో మల్టీస్టారర్

## మనసులో మాట బయటపెట్టిన హరీష్ శంకర్

సాధారణ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తన టేకింగ్‌తో ప్రేక్షకులను అలరించే దర్శకుడు హరీశ్ శంకర్. రవితేజ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్' .భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ శంకర్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మల్టీస్టారర్ తీయాల్సి వస్తే ఎవరితో తీస్తారని అడగ్గా, పవన్‌కల్యాణ్, రవితేజతో చేస్తానని అన్నారు. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరు తెరపై కనిపించినా మాస్ ప్రేక్షకులు విజిల్స్ హోరెత్తిస్తారు. అలాంటిది ఇద్దరు హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే, పూనకాలతో ఊగిపోవడం ఖాయం. ఈ విషయం సామాజిక మాధ్యమాల వేదికగానూ ట్రెండ్ అవుతుండటంతో ఓ ట్వీట్‌కు కూడా హరీశ్ రిప్లై ఇచ్చారు. 'చాలా మంది చాలాసార్లు అడిగారు. అది కార్యరూపం దాల్చాలని ఆశిద్దాం' అన్నారు. అలాగే, మహేశ్‌బాబుతోనూ ఒక సినిమా చేయాలని ఉందని అన్నారు. అది తన చిరకాల కోరిక అని అభిప్రాయపడ్డారు. అలాగే, కొన్ని సందర్భాల్లో దర్శకుడిగా తాను ఫెయిల్ అయి ఉండవచ్చు. కానీ, తన సినిమాల విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదని హరీశ్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే, హిందీలో విజయవంతమైన 'రైడ్'కు రీమేక్‌గా దీన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. రవితేజ నటన, హరీశ్ శంకర్ టేకింగ్‌తో పాటు, భాగ్యశ్రీ బోర్సే అందాలు సినిమాపై అంచాలను పెంచాయి.
తొలి సినిమాతోనే సామాజిక మాధ్యమాల వేదికగా యువ హృదయాలను భాగ్యశ్రీ కొల్లగొడుతోంది.

# మెగా ఫ్యామిలీ జోరు మీదుంది: నీహారిక

ఈ ఏడాది మెగా కుటుంబానికి అద్భుతంగా ఉందని మెగా డాటర్ నిహారిక కొణిదెల అన్నారు. ఆమె నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' కొత్త నటులతో దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై నిహారిక మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సంవత్సరం మా కుటుంబానికి అద్భుతంగా ఉంది. మా చరణ్ అన్న సినిమా ఆస్కార్స్‌కు వెళ్లింది. మా పెదనాన్నకు (చిరంజీవి) పద్మవిభూషణ్ వచ్చింది. మా బాబాయి (పవన్ కల్యాణ్) డిప్యూటీ సీఎం అయ్యారు. అలాగే నేను కూడా నిర్మాతగా నా ఫస్ట్ సినిమాతో వస్తున్నాను. ఇలానే మీ అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మా అన్నయ్య వరుణ్‌తేజ్ నాకెప్పుడు సపోర్ట్ చేస్తూ నా వెంటే ఉంటాడు. ప్రపంచంలో అందరూ బాగుండాలని కోరుకునే మా బావ సాయిధరమ్ తేజ్ ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం తర్వాత దర్శకుడు వంశీ పేరు ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తుంది. ప్రేక్షకులకు పరిచయం ఉన్న నటీనటులను పెట్టాలి అని అనుకున్నా. కొత్తవారితో చేద్దామని వంశీ అన్నారు. కానీ, ఇప్పుడు 15 మంది టాలెంట్ ఉన్న కొత్త యాక్టర్స్‌ను ఇండస్ట్రీకి ఇచ్చాననే తృప్తిని మీరు నాకు ఇచ్చారు. సాయి కుమార్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఆగస్టు 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ ఏడాది సక్సెస్‌లాగే సినిమాను కూడా హిట్ చేయాలని కోరుతున్నా. మీ అందరికీ నచ్చుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇది అతి విశ్వాసం కాదు' అని అన్నారు.

# నెట్ ఫ్లిక్స్ - తాప్సి.. మరోసారి అదే ప్లాన్



2020-21 మధ్యకాలంలో కరోనా ప్రభావం ఎక్కువగా ఉండేది. దేశవ్యాప్తంగా ఉన్న లాక్ డౌన్ కారణంగా థియేటర్స్ అన్ని మూతబడ్డాయి. అదే సమయంలో ఓటీటీపై పబ్లిక్ అటెన్షన్ పెరిగింది. అమెజాన్ ప్రైమ్, నెట్ ఫ్లిక్స్, హాట్ స్టార్ లాంటి ఇంటర్నేషనల్ ఓటీటీ స్ట్రీమింగ్ యాప్స్ లలో కంటెంట్ ని ప్రేక్షకులు ఇంట్లో చూడటం మొదలు పెట్టారు. దీంతో సాధారణ కథలకి కూడా ఆ సమయంలో మంచి వ్యూవర్ షిప్ వచ్చింది. కొద్దిగా బాగున్న సినిమాలు, వెబ్ సిరీస్ లు అయితే ట్రెండింగ్ లో చాలా కాలం కొనసాగాయి.అప్పుడు ఓటీటీలకి లభించిన ఆదరణ స్థిరంగా కొనసాగుతోంది. ఓటీటీలు కూడా డిఫరెంట్ కథలతో సినిమాలు, వెబ్ సిరీస్ లు నిర్మించడం మొదలు పెట్టాయి. ఒరిజినల్స్ పేరుతో నిర్మించిన ఈ కంటెంట్ లకి ఈ మధ్యకాలంలో సరైన ఆదరణ లభించడం లేదు. ముఖ్యంగా ఇంటర్నేషనల్ ఓటీటీ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ ఇండియన్ సినిమాలని భారీ ధరలు చెల్లించి కొనుగోలు చేస్తోంది. అయితే నెట్ ఫ్లిక్స్ ఒరిజినల్స్ గా తెరకెక్కిస్తున్న కథలు ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంలో విఫలం అవుతున్నాయి.నెట్ ఫ్లిక్స్ లో ఈ మధ్య బాగా హిట్ అయిన వెబ్ సిరీస్ అంటే సంజయ్ లీలా భన్సాలీ హీరామండీ.

మూవీస్ పరంగా మహారాజ్ కొద్దిగా ఆకట్టుకుకుంది. వైల్డ్ వైల్డ్ పంజాబ్, కిల్లర్ సూప్, ఆర్చీస్ మరియు మర్డర్ ముబారక్ వంటివి ప్రేక్షకులని ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. వీటికి ఆదరణ వచ్చిన మరీ గొప్పగా అయితే రాలేదు. నెట్ ఫ్లిక్స్ మాత్రం మళ్ళీ ఒరిజినల్ కంటెంట్ తో పుంజుకోవాలని అనుకుంటుంది. కంటెంట్ సెలక్షన్ అనేది వ్యూవర్ షిప్ పెంచడంలో కీలక భూమిక పోషిస్తుంది.
కరోనా టైంలో నెట్ ఫ్లిక్స్ లో ప్రేక్షకులని బాగా ఎట్రాక్ట్ చేసిన మూవీ హసీనా దిల్ రూబా. మర్డర్ థ్రిల్లర్ జోనర్ లో తాప్సి లీడ్ రోల్ లో వచ్చిన ఈ మూవీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. దీనికి సీక్వెల్ గా ప్యార్ ఆయీ హసీన్ దిల్‌రూబా మూవీ ఆగష్టు 9న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అవుతోంది. ఈ సినిమాలో కూడా తాప్సికి జోడీగా విక్రాంత్ మెస్సి నటించారు.మరి ఈ మూవీ ఎలాంటి సక్సెస్ అవుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పోలీస్‌గా విశ్వక్‌సేన్ కొత్త మూవీ



టాలీవుడ్ హీరో విష్వక్ సేన్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. రెండు చిత్రాలు సెట్స్‌పై ఉండగా.. తాజాగా మరో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. వివిఎస్13 వర్కింగ్ టైటిల్‌తో ఓ పోస్టర్ విడుదల చేశారు. శ్రీధర్ గంట దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. 'కాంతార' మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ దీనికి స్వరాలు అందించనున్నారు. పోస్టర్ చూస్తే ఇందులో విష్వక్ పోలీస్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం విష్వక్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో 'మెకానిక్ రాకీ'లో నటిస్తున్నారు. రాకీగా ఆయన మాస్ లుక్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. దీనితో పాటు ఇటీవల 'లైలా' అనే కొత్త సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయన అమ్మాయిగా కనిపించనున్నారు. రామ్‌నారాయణ్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రమిది.్గ÷న్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విభిన్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు ఈ చిత్రంలో కథానాయిక పాత్రకు కూడా ప్రాధాన్యముందని సమాచారం.